
## గంజాయి సేవించిన ఐదుగురి అరెస్టు



**ఘట్‌కేసర్, జూలై 13, ప్రభాతవార్త:** నిషేధిత గంజాయి తాగిన ఐదుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఘట్‌కేసర్ ఎస్ఐ శేఖర్ తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అంబేద్కర్‌లోని ఓఇంటిలో గంజాయి సేవిస్తున్నారన్న సమాచారంతో శనివారం రాత్రి ఎస్ఐ బి.ప్రభాకర్‌రెడ్డితో పాటు పోలీసులు వెళ్లి తనిఖీ చేశారు. అద్దగోని అరవింద్(25), సుంకరబోయిన ఉదయ్‌కిరణ్ (22), పగడాల కార్తీక్ (19), కుందురు శివ (22), తక్కన్ వినోద్ (23)లు గంజాయి తాగుతున్నట్లు గుర్తించారు. ఐదుగురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 460 గ్రాముల గంజాయిని, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ శేఖర్ తెలిపారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


## మిత్రుడి కటుంబానికి ఆర్థికసాయం

**ఘట్‌కేసర్, జూలై 13, ప్రభాతవార్త:** మరణించిన మిత్రుని కుటుంబానికి బాల్యస్నేహితులు ఆర్థికసాయం అందించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లో ఇటీవల నిరుడి నర్సింగ్‌రావు అనారోగ్యంతో మృతిచెందాడు. 2004-05 సంవత్సరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన నర్సింగ్‌రావు చనిపోవడంతో ఆయన క్లాస్‌మేట్స్ కుటుంబానికి బాసటగా నిలిచారు. ఆదివారం మిత్రులు ఆయన కుటుంబాన్ని పరామర్శించి నర్సింగ్‌రావు కూతురు అవంతి పేరు మీద రూ.40,000లు ఫిక్స్ డిపాజిట్ చేసి అతని భార్య లక్ష్మి, కూతురు అవంతి, కుమారుడు అవనాష్‌లకు అందజేశారు.



ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాన్ని అందజేస్తున్న మిత్రులు

## పని చూస్తే ఉపాధిహామీకి పునాది..

# ఉద్యోగ భద్రత ఏది?

**18 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో ఫీల్డ్ అసిస్టెంట్లు**

**పే స్కేల్ వర్తింపు కోసం నిరీక్షణ**

**రేవంత్ హామీ నిలబెట్టుకోలేకపోయారని ఆవేదన**

**దశల వారీగా నిరసన కార్యక్రమాలకు నిర్ణయం**



**రంగారెడ్డి అర్బన్, జూలై 13, ప్రభాతవార్త:** ఉపాధిహామీ పథకాన్ని అమలు చేయడంలో క్షేత్రస్థాయిలో కీలక పాత్ర పోషించే ఫీల్డ్ అసిస్టెంట్లు ఉద్యోగ భద్రత లేక ఇబ్బందులు పడుతున్నారు. తాము అధికారంలోకి వస్తే ఉద్యోగ భద్రత కల్పించి పే స్కేల్ వర్తింప చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. కొంతకాలంగా దశల వారీగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఫీల్డ్ అసిస్టెంట్లు నిర్ణయించారు. ఆ మేరకు ఇటీవల పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధిశాఖ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఉద్యోగభద్రత లేక ఫీల్డ్‌అసిస్టెంట్ల వెతలు అంత ఇంతకాదు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం తీసుకవచ్చింది. ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం కూలీలు వలస వెళ్ళకుండ ఉండడమే. ఈ పథకంలో ప్రతీ కుటుంబానికి వందరోజుల పని దినాలను కల్పించాలని లక్ష్యంగా నిర్ణయించారు. రాష్ట్రంలో సూమరు 53.09 లక్షల జాబ్ కార్డులను ఉపాధిహామీ కూలీలకు జారీ చేయగా, అందులో కోటి 10 లక్షల 77వేల మంది ఉన్నారు. రెగ్యులర్‌గా 50 లక్షల మందికిపైగా కూలీలు ఉపాధిహామీ పథకంపై ఆధారపడి జీవిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఉపాధి కూలీలకు పనులు కల్పించేందుకు ఫీల్డ్ అసిస్టెంట్లను కాంట్రాక్టు పద్ధతిలో నియమించారు. ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాలకు చెందిన వారితో పాటు మహిళలు, దివ్యాంగులు ఎక్కువగా ఉన్నారు. డిఆర్‌డిఓ ప్రాజెక్టు ద్వారా సెర్ప్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఉద్యోగులుగా ఉద్యోగ భద్రత కల్పించారు. అదే తరహాలో తమకు కూడా పే స్కేల్ వర్తింప జేయాలని కోరుతున్నారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఫీల్డ్ అసిస్టెంట్ల విధులు ఇలా..**

ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామాల్లో ఏడాదికి సరిపడా ఉపాధి పనులను గుర్తించి జాబు కార్డులు కలిగిన కూలీలకు పనులు కల్పించాలి. పనులు జరిగే చోట ఉదయం, సాయంత్రం ప్రత్యేక యాప్‌లో కూలీల హాజరు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. గ్రామాల్లోని నర్సరీ లను, ఏడు రకాల రిజిస్టర్లను నిర్వహించాల్సి ఉంటుంది. ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల నిర్మాణాలు, ఇతర పనుల్లో వీరి సేవలను వినియోగించుకుంటారు. గ్రామ పంచాయతీలో కార్యదర్శులకు సహాయంగా ఉంటారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాల్లో కూడా మీరు భాగస్వాములుగా ఉంటున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లను మూడు కేటగిరీలుగా విభజించి ప్రభుత్వం వేతనాలు అందజేస్తున్నది. మొదటి కేట గిరీలో నెలకు 10 వేలు, రెండో కేటగిరీలో 11 వేలు, మూడో కేటగిరిలో 9 వేల రూపాయల వేతనం ఇస్తున్నారు. కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రభుత్వ ఉద్యోగులుగా అక్కడి ప్రభుత్వాలు గుర్తించి వేతనాలను అందజే స్తున్నాయి. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఫీల్డ్ టెక్నికల్ అసిస్టెంట్లుగా గుర్తించి నెలకు 18 వేల రూపాయల వేతనాన్ని అందజేస్తున్నది. తమకు కూడా ఉద్యోగ భద్రత కల్పించి పేస్కేల్ వర్తింపచేయాలని కొంతకాలంగా ఆయా ప్రభుత్వాలకు విన్నవిస్తున్నారు. కానీ వారి సమస్యలు నేటికీ తీరలేదు. 18 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో తమ జీవితాలను నెట్టుకువస్తున్నారు.

**ఉపాధి పనుల్లో నిధుల కేటాయింపు...**

ఉపాధిహామీ పథకానికి కేటాయించిన నిధుల్లో 60 శాతం కూలీలకు, 40 శాతం మెటీరియల్ కంపోనెంట్ కింద వెచ్చించాలని నిబంధనలు రూపొందించారు. యేటా రాష్ట్రంలో ఉపాధిహామీ పనులను పెంచడంలో ఫీల్డ్ అసిస్టెంట్లు కృషి చేస్తున్నారు. కూలీలకు ఎంత ఎక్కువ పనులు కల్పిస్తే మెటీరియల్ కాంపోనెంట్ నిధులు పెరుగుతాయి. 2024-25లో 4344 కోట్ల రూపాయల వేతనాలు కూలీలకు చెల్లించగా, మెటీరియల్ కాంపోనెంట్ కింద 2614 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు, మురికి కాలువలు, అంగన్వాడి కేంద్రాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల భవనాల నిర్మాణాలు చేపడుతున్నారు. యేటా 2 వేల నుంచి 2600 కోట్ల రూపాయల వరకు శాశ్వత నిర్మాణ పనులు గ్రామాల్లో చేపట్టేందుకు ప్రభుత్వానికి మేలు చేస్తున్నారు. ఏ ప్రభుత్వం కూడా వారికి ఉద్యోగ భద్రత కల్పించకపోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరుతూ దశలవారీగా నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు ఫీల్డ్ అసిస్టెంట్లు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు ఉద్యోగ భద్రత కల్పించి పేస్కేల్ వర్తింపచేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లు కోరుకుంటున్నారు.



ప్యాచ్ లేచిపోతున్న రోడ్డు

## ప్యాచ్ రెండు నెలలకే ..

# పాయె!

**తాండూరు-హైదరాబాద్ రోడ్డు విస్తరణ పనులకు వీడని గ్రహణం**

**రూ.55 కోట్లను కేటాయించినా అర్ధంతరంగా బ్రేక్**

**బిల్లులు రాక చేతులెత్తేసిన కాంట్రాక్టర్**

**ప్రజాప్రతినిధులు బుజ్జగించిన నిరాకరణ**

**ఏప్రిల్‌లో తాత్కాలిక మరమ్మతులు**

**వర్షాలకు కొట్టుకుపోతున్న రహదారి**

**ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** తాండూరు-హైదరాబాద్ రహదారి విస్తరణ పనులకు గ్రహణం వీడటం లేదు. రోడ్లు భవనాల శాఖ పరిధిలో గల ఈ ప్రధాన రహదారి కోసం పదేండ్లుగా ఎదురు చూస్తున్నారు. తెలంగాణ ఏర్పడిన కొత్తలో రూ.55 కోట్లను కేటాయించారు. తాండూరు నుంచి వికారాబాద్ వరకు మూడులైన్ల రహదారి పనులు ప్రారంభించారు. అయితే, యేడాదికే పనులు అర్ధంతరంగా ఆగిపోయాయి. ఇంకా రెండు లేయర్ల బీటీ పనులు చేపట్టాల్సి ఉండగా కాంట్రాక్టర్లకు బిల్లులు రాక పనులు చేపట్టలేకపోయారు. 50 శాతం పనులు చేపట్టి చేతులెత్తేశారు. దాంతో ఇటీవల పాత కాంట్రాక్టును రద్దు చేశారు. నిరుడు నవంబరులో కొత్తగా అంచనాలు రూపొందించి టెండర్లు పిలిచారు. రూ.49 కోట్ల వ్యయంతో 10 మీటర్ల వెడల్పు గల రోడ్డు పనులు చేపట్టేందుకు నిర్ణయించారు. ఈ నిధులతో తాండూరు నుంచి పెద్దేముల్ మండలం మంచన్‌పల్లి వరకు విస్తరించనున్నారు. ధారూరు మండల శివారు రాంపూర్ నుంచి అనంతగిరి ఘాట్ రోడ్డు వరకు రెండో బిట్ పనులు చేపట్టనున్నారు. ఇంకా టెండర్ల ప్రక్రియ పూర్తి కాకుండానే ఏప్రిల్‌లో శంకుస్థాపన చేశారు. వెంటనే మంబాపూర్, మంచన్‌పల్లి, దుగ్గాపూర్ తదితర ప్రాంతాల వద్ద దెబ్బతిన్న రోడ్డుపై చకచకా ప్యాచ్ వర్క్ చేశారు. వర్షాకాలం వచ్చేసరికి ఇబ్బందులు వస్తాయని భావించిన వికారాబాద్ కాంట్రాక్టర్లు జూన్ నాటికల్లా రోడ్డు పూర్తి చేస్తామని చెప్పారు. సరిగ్గా అదే సమయంలో హైదరాబాద్‌కు చెందిన కాంట్రాక్టర్ ఒకరు టెండర్లకు అడ్డుపుల్ల వేశారు. అంచనాలకు మించి ఆయన ఈ పనులకు దరఖాస్తు వేశారని తెలిసింది. దాంతో ప్యాచ్ వర్క్‌లో బిజీగా ఉన్న వికారాబాద్ కాంట్రాక్టర్లు ఆయోమయానికి గురైనారు. హైదరాబాద్ కాంట్రాక్టర్‌ను బుజ్జగించేందుకు శతవిధాలుగా ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఆఖరుకు ప్రజాప్రతినిధులు కూడా జోక్యం చేసుకున్నా లాభం లేదని గ్రహించిన స్థానిక కాంట్రాక్టర్లు, ఆర్‌అండ్‌బి అధికారులు కోర్టును ఆశ్రయించినట్లు తెలిసింది. హైదరాబాద్ కాంట్రాక్టర్ చేసిన కొన్ని సాంకేతికపరమైన లోపాలపై కోర్టును ఆశ్రయించడంతో ప్రస్తుతం పనులకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇలా ఉండగా ఏప్రిల్‌లో వేసిన ప్యాచ్‌వర్క్ ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతింటోంది. పలుచోట్ల ప్యాచ్‌లు లేచిపోయాయి. దాంతో ప్రయాణికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఉండగా ధారూరు మండలం రాంపూర్ నుంచి ఐదు కిలోమీటర్ల పొడవునా మరో కాంట్రాక్టర్ ప్యాచ్‌వర్క్ పూర్తి చేశారు. అక్కడ మరో లేయర్ బీటీ వేస్తే దాదాపు పనులు పూర్తయినట్లేనని అంటున్నారు. ఎటొచ్చినా తాండూరు నియోజకవర్గం పరిధిలోని 18 కిలోమీటర్ల పనులకే అటంకాలు ఎదురవుతున్నాయి. ప్రస్తుత పరిస్థితిలో టెండర్లు పూర్తయినా వర్షాకాలం వల్ల బీటీ పనులు చేపట్టడం సాధ్యం కాదు. అక్టోబరు లేదా నవంబరు పనులు చేపట్టే అవకాశాలు ఉన్నాయి.






## టాలీవుడ్ ఆర్ట్ డైరెక్టర్లకు ఇంటి స్థలాలు

**కేశంపేట, జూలై 13, ప్రభాతవార్త :** కేశంపేట మండలపరిధి లోని, వేములనర్వ గ్రామ శివారులో సినీ ఆర్ట్ డైరెక్టర్లకు ఇంటి స్థలాల పంపిణీ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేశంపేట తాజా మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, ప్రముఖ సినీ నటుడు ఆలీ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందే బాబయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ. సినీ రంగంలో కళాకారుల కృషి, ప్రతిభ, సాహసోపేతమైనయని వారి కష్టం ఎనలేనివని అన్నారు. వారికి ఇంటి స్థలాలు లభించడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు ఆలీతో పాటు పలువురు సినీ డైరెక్టర్లు, నటులు పాల్గొన్నారు. ఈ స్థలాల పంపిణీతో ఆర్ట్ డైరెక్టర్ల దీర్ఘకాలిక స్వప్నం నెరవేరిందని, ఇది వారి కుటుంబాలకు భద్రతను చేకూరుస్తుందని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.

# పురుగుల అన్నం తినలేం

**సిరిపూరం ఎస్సీ హాస్టల్ విద్యార్థుల ఆందోళన**

**సిబ్బంది నిర్లక్ష్యంగా వండుతున్నారని ధ్వజం**

**అధికారులు పట్టించుకోవడవలేదని ఆవేదన**

**కస్తూరిబా బాలికల హాస్టల్‌నూ ఇంతే..**

**మెనూ ప్రకారం భోజనం ఇవ్వడంలేదని ధర్నా**

**మర్పల్లి, జులై 13 ప్రభాతవార్త :** మర్పల్లి మండలంలోని సిరిపూరం గ్రామంలో గల ఎస్సీ బాలుర వసతి గృహంలో ఆదివారం నాడు మధ్యాహ్న భోజనంలో పురుగులు వచ్చాయని విధ్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చేశారు. సిబ్బంది నిర్లక్ష్యం అధికారుల అశ్రద్ధ కార ణంగా ఇలా జరుగుతుందని విద్యార్థుల తల్లి దండ్రులు అరోపించారు. వండిన అన్నాన్ని తినకుండా పారవేశారు. అధికారులు శ్రద్ద తీసుకొని విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇవ్వాలని విధ్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. మండలం లోని కస్తూరిబా బాలికల వసతిగృహంలో ఇలాంటి సంఘటనే జరిగింది. అన్నలో పురుగులు వస్తు న్నాయని, మెనూ ప్రకారం భోజనం ఇవ్వడం లేదని విద్యార్థినిలు ధర్నా నిర్వహించారు. ఇలాంటి సంఘటనలు జరుగుతుంటే ఉన్నత అధికారులు పట్టించుకోరా అని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు.



మొక్కల్లో పడేసిన పురురుగుల అన్నం



జగ్గంగూడలో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి తదితరులు

## ఊరూరా బోనాల సందడి

**శామీర్‌పేట, జూలై 13, ప్రభాతవార్త :** శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం బోనాల పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో బోనాల పండుగను అంగరంగ వైభవంగా ప్రజలు జరుపుకున్నారు. ఆయా మండలాల్లోని వివిధ గ్రామాల ప్రజలు మహిళలు బోనాలు ఊరేగింపుగా తీసుకవెళ్లి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. శామీర్‌పేట, బాబగూడ, మిగతా 2లో

## సొంత ఖర్చుతో రోడ్డు మరమ్మతు పనులు

**తలకొండపల్లి, జూలై 13, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతల మాయంగా ఉండడంతో ఇబ్బందులకు గురైన గ్రామస్తుల కోరిక మేరకు 40 వేల రూపాయల సొంత ఖర్చుతో రోడ్డు మరమ్మత్ పనులు చేపట్టారు. తలకొండపల్లి మండల పరిధిలో రాంపూర్ గ్రామానికి మండల కేంద్రం నుంచి వచ్చే రోడ్డు గుంతల మయం కావడంతో రాకపోకులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. దీంతో ఇదే గ్రామానికి చెందిన మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ శ్రీశైలం యాదవ్ గ్రామస్తుల ఇబ్బందులను తెలుసుకొని సొంత ఖర్చుతో రోడ్డుపై ట్రాక్టర్లతో మట్టి, మొరం పోయించి గుంతలను పూర్తి చేశారు. మొత్తం 40 వేల రూపాయల సొంత ఖర్చు నిధులతో రోడ్డు మరమ్మతుకు కృషి చేసినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు కటికల యాదయ్య, తిక్కల వెంకటయ్య, మాజీ సర్పంచ్ దుర్గాపురం యాదయ్య, ఉపసర్పంచ్ మోహన్ రెడ్డి, గ్రామ టిఆర్ఎస్ కమిటీ అధ్యక్షులు సప్పిడి ఆంజనేయులు నాయకులు చిన్నారి మోహన్ రెడ్డి ఆంజనేయులు పకీర రామ్ రామదాసు అంజయ్య కొమురయ్య శేఖర్ చిన్నయ్య శ్రీశైలం తదితరులున్నారు.




రోడ్డుపై ఉన్న గుంతలను పూడుస్తున్న నాయకులు

## రహదారి విస్తరణ వద్దు మహాప్రభో




రాస్తారోకో నిర్వహిస్తున్న బాధితులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 13, ప్రభాతవార్త :** రాజీవ్‌రహదారి రోడ్డు వెడల్పు నిర్మాణం విషయంలో బాధితులు తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాస్తారోకో నిర్వహించి ఆందోళన వ్యక్తం చేశారు. మేడ్చల్ జిల్లా పరిధిలోని లోతుకుంట నుంచి తూంకుంట, శామీర్‌పేట ఓఆర్‌ఆర్ వరకు రాజీవ్‌రహదారి ఎలివెటెడ్ కారిడార్ రోడ్డు వెడల్పు నిర్మాణ పనులు చేపట్టటానికి ప్రభుత్వం భూసేకరణకు ఏర్పాట్లు సిద్ధం చేసిన సంగతి తెలిసిందే. అయితే జెబిఎస్ నుంచి తూంకుంట, శామీర్‌పేట ఓఆర్‌ఆర్ వరకు రాజీవ్‌రహదారి రోడ్డు వెడల్పు నిర్మాణ పనులు చేపట్టటానికి ప్రభుత్వం నిర్ణయించింది. లోతుకుంట నుంచి బొల్లారం వరకు జెఎసి (సిబ్లాక్) ఇన్‌చార్జి డాక్టర్ సుదాకర్ నేతృత్వంలో ఆస్తులు కోల్పోతున్న యజమానులు సమావేశమై రాజీవ్‌రహదారిన బాధితులు రాస్తారోకో నిర్వహించి ఆందోళన వ్యక్తం చేశారు. దీనిలో జెఏసి చైర్మన్ తేలుకుంట సతీష్ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో మనకు న్యాయం జరిగే వరకు ఐక్యతతో పోరాటం ఉద్భృతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. 200ఫీట్ల మిగతా 2లో




విజేతలకు బహుమతులు అందజేస్తున్న శివసేనారెడ్డి. ఎమ్మెల్యే యాదయ్య

## 10 ఎకరాల్లో క్రీడా ప్రాంగణాలు

**రాష్ట్ర స్పోర్ట్స్ ఆథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య**

**షాబాద్, జూలై 13, ప్రభాతవార్త :** ఒలంపిక్ క్రీడల్లో బంగారు పతకమే సాధించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి క్రీడాపాలసిని తీసుకువచ్చారని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి. ఎమ్మెల్యే కాలె యాదయ్యలు అన్నారు. ఏఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 15 రోజులుగా షాబాద్ పీఆర్ఆర్ మిని స్టేడియంలో జరిగిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన జట్లకు ఆదివారం జిల్లా గ్రందాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, ఆధ్యాత్మిక గురువు మల్లిఖార్జున అప్పాజీలతో కలిసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో త్వరలో క్రీడాపాలసీ ద్వారా గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో రూ. 2కోట్ల 50 లక్షల నిధులతో క్రీడా మైదానాలను అభివృద్ధి చేసి సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తామన్నారు. ఒలంపిక్స్‌లో బంగారు పథకం సాధిస్తే ఎటువంటి పైరవీలు లేకుండా రూ.6కోట్లు క్రీడాకారునికి అందజేస్తామన్నారు. షాబాద్‌లో 10 ఎకరాల భూమిని కేటాయిస్తే ఇండోర్, మిగతా 2లో

